19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 12 ఆగస్టు 2025 పేజీలు : 8

## బాధితుల సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు

### ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 11 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాల యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితు ల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధి త ఫిర్యాదులపై క్షేత్ర

-2లో

## రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులు ఉపయోగపడాలి



- **రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**
- **మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం, సహకార బ్యాంకు బ్రాంచ్ ను ప్రారంభించిన మంత్రి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, ఆగస్టు 11 :** రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులు ఉపయోగ పడాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.సోమవారం రాష్ట్ర మంత్రి కమాన్ పూర్ మండలంలో పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ఆధ్వర్యంలో 65 లక్షలతో నిర్మించిన నూతన పి.ఎ.సి.ఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) భవనాన్ని, 79 లక్షలతో నిర్మించిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని, కరీంనగర్ డి.సి.సి.బి చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష లతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ

-2లో

## పకడ్బందీ ప్రణాళికతో కరీంనగర్ అభివృద్ధి

### -రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 11 :** పకడ్బందీ ప్రణాళికతో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ఒక మాడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం, ఐడిఎస్ ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు. దాదాపు 4.79 కోట్లతో మౌలిక వసతుల కల్పన.. ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. నాలుగు కోట్లతో సుడా వాణిజ్య భవన నిర్మాణాన్ని చేపడుతు న్నామని తెలిపారు. ప్రస్తుతం రెండు కోట్లు మంజూరు అయ్యాయనీ, వాటితో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ పనులు 79 లక్షలతో చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన పనులు నాణ్యతతో చేపట్టేలా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని సూచించారు. పనులు వేగవంతంగా చేపట్టి త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నగరంలో మిగిలిపోయిన పనులకు ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామనీ, ఆ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. అదేవిధంగా కరీంనగర్ కు తలమానికంగా నిలిచే మానేర్ రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ శాతవాహన యునివర్సిటీ లో తాము ఏర్పాటు చేసిన గ్రూపులతోనే యూనివర్సిటీ రన్ అయిందనీ, తమ ప్రభుత్వం వచ్చాక శాతవాహన యూనివర్శిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో , %తీఎశీ% మహేశ్వర్ మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, మృత్యుంజయం, జిల్లాఅధికారులు, , మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### -జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 11:** ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బిఎస్.లత, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సాను కూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధా న్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటిక పృుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి, డిఆర్డిఓ రఘు వరన్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 11:** ప్రజలు, విద్యార్థులు తమ పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చునని రాష్ట్ర సంక్షేమ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మపురి పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా వైద్య అధికారి ప్రమోద్ తో కలిసి పాల్గొన్నారు .ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వైద్య అధికారులతో కలిసి నులిపురుగుల నివారణ మాత్రలను అందజేసారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిల్లలు నిత్యం చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, తినేటప్పుడే కాకుండా ఆటలు ఆడిన తర్వాత, టాయిలెట్ వెళ్లిన తర్వాత కూడా శుభ్రత పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని తెలిపారు. ము ఖ్యంగా నులిపురుగుల వల్ల వ్యాపించే వ్యాధుల నివారణలో పరిశుభ్రత కీలకమ న్నారు.అదే విధంగా ప్రతి ఇంట్లోనూ, పాఠశాలల్లోనూ పరిశు భ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని,ప్రభుత్వ పథకాలను సమర్థ వంతంగా వినియోగించుకుని సకాలంలో టీకాలు వేయించుకోవాలని ఆరోగ్యంతో పాటు విద్యార్థుల మానసికాభివృద్ధికీ పరిశుభ్రత అవసరమని ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యలో మెరుగైన ఫలితాలు సాధించగలరు" అని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్,మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు చిలుముల లావణ్య లక్ష్మణ్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, నేరెళ్ల వైద్యాధికారి శివ కుమారి,సీడీపీఓ శ్రీవాణి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు,విద్యార్థులు, ఉపాధ్యా యులు అధికారులు పాల్గొన్నారు.

## పరామర్శించిన చైర్మన్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 11 :** యువజన కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ ను కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు సోమవారం పరామర్శించారు. శివ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో గల శివనివాసంకి వెళ్లి ఆయనను పరామర్శించి ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బుర్ర సత్యం లల్లు బొజ్జ సతీష్ నల్లెల్లి శంకర్ పటేల్ తదితరులు ఉన్నారు.

## బైకు దొంగ అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి ఫేట ఆగస్టు 11 :** ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ముత్యాల సాయికిరణ్ అనునతని కి రాజన్నపేట గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉండగా అందులో ఉన్న బోర్ డ్యామేజ్ అయిందని రిపేర్ గురించి 08.08.2025 రోజున నీరటి శ్రీనివాస్, తండ్రి రాజయ్య, వయసు 30 సంవత్సరాలు, కులం ముదిరాజ్, గ్రామం గండి లచ్చపేట తంగళ్ళపల్లి మండలం అను అతనికి ఫోన్ చేసి రమ్మనగా అతడు తన స్పెండర్ ప్లస్ బండి పై రాజన్నపేట గ్రామానికి వచ్చి రోడ్ పై బండి పార్కింగ్ చేసి ముత్యాల సాయికిరణ్ బోరు మోటార్ వద్దకు వెళ్లి రిపేర్ చేసి తిరిగి వచ్చి చూసేసరికి తన బండి కనిపించలేదని దానిని ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగిలించినారని నిన్న దరఖాస్తు ఇవ్వగ ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి గారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించగా, దర్యాప్తులో భాగంగా ఈ రోజున నేరస్థుడైన బానోతు తిరుపతి, తండ్రి బాల్య నాయక్ ,వయస్సు 55 సంవత్సరాలు కులం లంబాడా గ్రామం చిన్న బోనాల సిరిసిల్ల అనునతన్ని పట్టుకొని నేరస్తుని దగ్గర నుండి బండిని రికవరీ చేసి అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా శ్రీయుత గౌరవ మెజిస్ట్రేట్ గారు 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ కు పంపించనైనదని, యస్ ఐ రాహుల్ రెడ్డి తెలిపారు.

## బాధితుల సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**స్థాయిలో పరిశీలిం చి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### -ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 11:** స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించాలి అని అర్జీ టు జి ఎం బి వెంకటయ్య అన్నారు. సోమవారం సింగరేణి సంస్థ ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కన్ఫరెన్స్ హాల్ నందు ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలపై ఏరియా ముఖ్య అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆగష్టు 15న నిర్వహించే స్వతంత్ర దినోత్సవ వేడుకలను కమ్యూనిటీ హాల్, 8 ఇంక్లైన్ కాలనీ నందు ఘనంగా నిర్వహించను నట్లు ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య తెలిపారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం, ముఖ్య అతిధి స్వతంత్ర దినోత్సవ సందేశం, అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము అనంతరం పాటశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యక్రమము విజయవంతమయ్యేలా చూడాలని ఏరియా అధికారులకు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.వెంకటయ్య గారు తెలిపారు.

# రైతుల సంక్షేమానికి...

**మొదటి పేజీ తరువాయి....**సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,కమాన్ పూర్ మండలంలో సహకార బ్యాంకు బ్రాంచ్ ప్రారంభించిన సందర్భంగా రైతులకు సహకార సంఘ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో గత సంవత్సర కాలంలో రైతు సంక్షేమం దిశగా రాజీ లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు.జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ బ్రాంచ్ నందు డిపాజిటర్లకు, కస్టమర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా నిర్మించడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను వారికి చేర్చేందుకు బ్యాంకులు ఉపయోగ పడతాయని అన్నారు.రైతుల సంక్షేమం దృష్ట్యా సహకార బ్యాంకులో దోహదపడతాయని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా కమాన్ పూర్ మండల కేంద్రం లో సహకార బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేశామని అన్నారు.కరీంనగర్ డి.సి.సి.బి చైర్మన్ రవీందర్ రావు మాట్లాడుతూ, కమాన్ పూర్ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని, సహకారం బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని అన్నారు. ముందుగా గడియారం మనోజ్ శర్మ గడియారం వేణుమాధవ శర్మ లు వేద పండితుల మంత్రోచ్ఛావాల మధ్య మంత్రి శ్రీధర్ బాబు కు సోమవారం ఘన స్వాగతం పలికారు.కేంద్ర సహకార బ్యాంకులో 72 శాఖలు ఉంటే 32 భవనాలు నిర్మించుకోవడం జరిగిందని,సహకార సొసైటీ ద్వారా కూడా భవనాలు బ్యాంకుకు అద్దె ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో 70కోట్ల నష్టం 400 కోట్ల వ్యాపారంతో ఉన్న సహకార బ్యాంకును నేడు 7200 కోట్ల వ్యాపారం, 120 కోట్ల లాభాలతో నడిచేలా అభివృద్ధి చేశామని, ప్రతి సంవత్సరం కస్టమర్లకు వాటాదారులకు బోనస్ కూడా అందిస్తున్నామని అన్నారు . రైతులకు అందరికీ ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఎవరు కూడా దిగా అన్నారు. రైతుల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్ , జిల్లా సహకార అధికారి శ్రీ మాల,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ సరోజన సహకార సంఘం కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్, రామకృష్ణారెడ్డి కోలేటి మారుతి, బయ్యపు మనోహర్ రెడ్డి, సూర సమ్మయ్య, చొప్పరి సదానందం, కటకం రవీందర్,ఇనగంటి రామారావు పిల్లి రాజు, రంగు సత్యనారాయణ గౌడ్, లల్లు , ఏఎంసి డైరెక్టర్లు ముసుగుల నరేందర్ రెడ్డి, సిద్ధం మురళి కృష్ణ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 11:** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు తరలివచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటవెంటనే పరిశీలించి వాటిని పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్లో పెట్టవద్దని, వాటికి సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 231 ఫిర్యాదులు వచ్చాయి. వీటిపై ప్రత్యేక దృష్టించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. తెలంగాణ యువతకు ప్రభుత్వం కల్పిస్తున్న అత్యధునిక నైపుణ్యం శిక్షణ సంస్థలు (ఏటీసీలు) సంబంధించిన పోస్టర్లను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 11.** బహుజన సమాజ్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలి అని పెదవిల్ జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు ఇరికిల్ల రాజనర్సయ్య అన్నారు.బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా సమీక్ష సమావేశం సోమవారం పెద్దపల్లి జిల్లా బి ఎస్ పి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగినది .ఈసమావేశనికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంఛార్జి పెగ నరేష్ హాజరైనరు సమావేశంలో జిల్లాలో బీఎస్పీ పార్టీ పరిస్థితులను అసెంబ్లీ,సెక్టార్,బూత్ స్థాయి కమిటీల రిపోర్ట్ ను పరిశీలించారు కమిటీలు లేని ప్రాంతంలో కార్యకర్తలను సమావేశపర్చి కమిటీలను నియమించాలని తెలిపారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ ని గెలిపించుటకు గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలన్నారు అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు . రైతులకు పూర్తి రుణమాఫీ చేయడంలో మరియు వరి సన్నరకలుకు క్వింటాలకు 500 బోనస్ ఇస్తాం అన్న హామీని పూర్తిగా మర్చిపోయించని అన్నారు అదేవిదంగా మహిళలకు, విద్యార్థులకు, నిద్యోగులకు,వృద్దులకు వికలంకులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మోసం చేసిందని అన్నారు.కాంగ్రెస్ కామారెడ్డి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ డిక్లరేషన్ ను అమలు చేయడంలో కాంగ్రెస్ మోసం చేస్తోందని బిసి సమాజాన్ని మభ్యపెట్టి ఓట్లు దండుకోవలని కపటప్రేమ వోలకబోస్తుందని ఈకుట్రలో బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలు భాగం పంచుకున్నాయని అన్నారు బిసి ప్రధాని అని చెప్పుకునే నరేంద్ర మోడీ దేశంలో బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు విద్య, ఉద్యోగుల రాజకీయ,ఆర్థిక రంగాలలో జనాభా లెక్కలప్రకారం అన్ని రంగాలలో సామాజిక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశం బహుజనులకు సంపూర్ణ సామాజిక న్యాయాన్ని కల్పించేది బీఎస్పీ పార్టీ మాత్రేమని బహుజన మహనీయుల ఆలోచన విధానాలను భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలుచేసే ఏకైక రాజకీయ జాతీయ పార్టీ బీఎస్పీ ఒక్కటే అని బహుజనులు రాజకీయ అధికారాన్ని సాధించుకొనుటకు ఓటు హక్కును ఉపయోగించుకోవలని కోరారు ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, రామగుండం అసెంబ్లీ ఇంఛార్జి జింక ఉదయ్,అసెంబ్లీ అధ్యక్షుడు జనగామ లింగయ్య,పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద, నాయకులు జనగామ అంజయ్య, పల్లికొండ శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారుల గైరాజర్...?

**-ప్రజావాణి కార్యక్రమంపై పట్టింపులేని అధికారులు ..?**
**-సమయపాలన ఉండదు...సమస్యలు పరిష్కారించరు...?**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగస్టు (11) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల నిర్లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కారం జటిల మవుతుంది.దీంతో మొక్కుబడిగా ప్రజావాణి కార్యక్రమం జరుగుతోంది. జగిత్యాల ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.సోమవారం మెట్ పల్లి పటణం లో వ్యవసాయ మార్కెట్ యార్డులో 5 వనెంబర్ గోదాం అగ్ని ప్రమాదం జరగగా ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వరప్రసాద్ ,సిబ్బంది ని ఆర్డీవో ఆదేశాలతో అక్కడికి వెళ్ళారు. దీంతో మండలంలోని వివిధ శాఖల అధికారులు ప్రజావాణికి హాజరు కావాల్సి ఉండగా ఏ ఒక్క అదికారి 10: 30 నిమిషాల సమయం కు హాజర్ కాలేదు. 10: 50 సమయంకు ఎంఆర్సి నుండి కంప్యూటర్ అపరేటర్ కార్తీక్ హజరైయ్యరు.మండల అధికారుల తిరుపట్ల పలు విమర్శలకు తావిస్తోంది.ఇబ్రహీంపట్నం మండల ఎంపిడివో సలిం వర్షకోండ ఇందిరమ్మ ఇల్ల పరిశీలనకు వెళ్ళగా,మహిళ సమైఖ్య ఎపియం శంకర్ లు అలస్యంగా వచ్చినట్లు సమాచారం, ప్రజావాణీ కీ హజరైయ్యరు. ఎంఈవో, విద్యుత్ శాఖ ఏఈ, వ్యవసాయ అధికారి,తదితర శాఖల అదికారులు హాజరు కాలేదని, వారికి సంబంధించిన అధికారులు సైతం ప్రజావాణికీ గత కొన్ని వారాలుగా నామత్రం గా వస్తున్నరని ఇదే తంతు సాగుతుందని ప్రజలు వాపోతున్నారు. ప్రతి సోమవారం సంబంధిత శాఖల ఉన్న తాధికారులకు సమాచారం అందిస్తున్నామని తహశీల్దార్ వరప్రసాద్ తెలిపారు. కొందరు అధికారులు రిజిస్టర్ లో వచ్చిన ట్లు హాజరు వేసుకొని వెళ్నారని సమాచారం.ఎదిఏమైనా మండల ప్రజలు సమస్యల పరిష్కారానికి ఎంతో ఆశతో ప్రజావాణికి వచ్చి అర్జీలు పెట్టుకుంటే వారికి నిరాశే మిగులుతుంది. ఉన్నతాధికారులు స్పందించి అన్ని శాఖాల మండల స్థాయి అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆలయాలలో శ్రావణ సోమవారం పూజలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగస్టు(11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్, తిమ్మపూర్,యామపూర్,ఫకీర్ కోండాపూర్, వేములకుర్తి, బర్దిపూర్, ములరాంపూర్, ఎర్దండి, కోమటికోండాపూర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపేట్, ఇబ్రహీంపట్నం, కేశాపూర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని ఆలయలలో శ్రావణ మాసం పురస్కరించుకొని సోమవారం భక్తుల సందడి నెలకొంది. ఉదయం నుండే భక్తులు గోదావరి పుణ్య స్నానాలను అచరించి.సమీపంలోని శివలయాలలో దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.శ్రావణ మాసంలో నిత్యం భక్తుల సందడి ఉండే అవకాశం ఉన్నందున ఆలయ పరిసరాల్లో తగు ఏర్పాట్ల తోపాటు,పరిశుభ్రత పాటించేలా చర్యలు చేపట్టారు.గోదవరి నది అలా యలలో భక్తులు అలయకమిటీ ముదస్తు సుచనలు జారిచేశారు.పలు చోట్ల అన్నప్రసాద కార్యక్రమాలు జరిగాయి. ఈకార్యక్రమంలో అయా గ్రామల అర్చకులు, అలయకమిటీ సభ్యులు, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ & బి రోడ్ల పర్యవేక్షణలో
# అధికారుల నిర్లక్ష్యం - అపార నష్టం



**చురకలు ప్రతినిధి కోరుట్ల రూరల్, ఆగస్టు 11 :** ఆర్&బి (రోడ్లు భవనాల) శాఖ ఆధ్వర్యంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రోడ్ల పర్యవేక్షణ లోపం వల్ల అవి శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి ఏర్పడుతోందని కోరుట్ల మండల టీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వనతడుపుల అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాలు, మండల పరిధిలో తారు రోడ్లు చక్కగా నిర్మించినప్పటికీ వాటి నిర్వహణపై అధికారులు శ్రద్ధ చూపడంలేదని ఆయన అన్నారు. అనేక రోడ్లకు ఇరువైపులా రైతుల భూముల నుండి లేదా ఇతర కారణాల వల్ల వందల మీటర్ల పరిధిలో నీరు చేరి నిల్వ అవుతున్నా, దీనిపై పట్టించుకునే వారు లేరని తెలిపారు.దీంతో ప్రజాధనం వృథా అవుతుందని అంజయ్య పేర్కొన్నారు. కొద్ది సంవత్సరాల క్రితం గ్యాంగ్‌మెన్‌లను నియమించి ప్రతిరోజూ కొన్ని రోడ్లను పర్యవేక్షించి, పై అధికారులకు సమాచారం అందించి తగు చర్యలు తీసుకునే పద్ధతి ఉండేదని, కానీ ఇప్పుడు అలాంటి పర్యవేక్షణ జరగడం లేదని ఆయన విమర్శించారు. ఈ పరిస్థితుల్లో రెండు సంవత్సరాలు కూడా పూర్తి కాకముందే కొత్తగా వేసిన రోడ్లు దెబ్బతింటున్నాయని అంజయ్య తెలిపారు.

## గుట్టను ధ్వంసం చేయవద్దని
# మాజీమంత్రికి వినతి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 11 :** తమ ఊరి గుట్టను ధ్వంసం చేయకుండా చర్యలు తీసుకోవాలని జగిత్యాల మండలం హను మాజీపేట గ్రామానికి చెందిన రైతులు సోమవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డికి వినతిపత్రం అందించారు.జిల్లా కేంద్రం లోని ఇందిరా భవన్ లో జగిత్యాల మండలం హన్మజీపేట్ గ్రామ ప్రజలు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. హన్మజీపేట్ గ్రామంలోని గుట్టకు ఆన్ లైన్ టెండర్ నిర్వహిస్తున్నారని,మట్టి త్రవ్వకం మొదలు పెడితే సంపద కూలిపోవడం తో పాటు పర్యావరణం పాడవుతుందని, పర్యవరణం కోసం తవ్వకాలు నిలిపి వేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జీవన్ రెడ్డి మాట్లాడుతూ గుట్టలు సంపదగా, ఆస్తులుగా భావించాలని, పర్యావరణంతో పాటు మట్టి అవసరమే కాని దానికి గుట్టలు తవ్వడమే మార్గం కాదన్నారు. వరద కాలువ మట్టి దశాబ్ద కాలం వాడిన తరగని మట్టి ఉందన్నారు. ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఆటలతోనే మానసిక ఉల్లాసం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,ఆగస్టు 11 :** ఆటలతోనే మానసిక ఉల్లాసం కలుగుతోందని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఆటలపోటీలను జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం వృత్తిలో బిజీగా ఉండే న్యాయవాదులు ఆటలు ఆడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, క్రీడా కార్యదర్శి బిగుల్లా శంకర్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్,ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్,ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఆకుల మానస, మన్నె గంగాధర్,గురిజెలా గోపి మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్య రక్షణలో కేరళ హైస్కూల్ ముందడుగు

**-నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ పంపిణీ**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 11 :** కోరుట్ల పట్టణంలోని కేరళ (ఇ/మి) హైస్కూల్‌లో సోమవారం రోజున నర్సరీ నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులందరికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ మాత్రల వలన నులి పురుగులు నివారించబడతాయి, పిల్లలు పోషకాహార లోపం నుండి దూరమవుతారని, అలాగే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ. బారీ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సమీనా తబస్సుమ్, సూపర్‌వైజర్ నాగభూషణం, ఎంఎల్‌పీ రమ్య, ఏఎన్‌ఎం బాలమణి, ఆశావర్కర్లు రాజేశ్వరి, కావేరి, పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ. బారీ, ప్రిన్సిపాల్ సెలెన్ బారీ, ఛైర్మన్ ఎం.ఏ. హాది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో పోలీసుల అత్యుత్సాహం

**-దివ్యాంగుడిని ఈడ్చుకెళ్లిన కానిస్టేబుల్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల ఆగస్టు 11 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన దివ్యాంగుడు రాజ గంగారాం తన ఇంటికి సంబంధించిన సమస్య పరిష్కారానికి ప్రజావాణికి వచ్చాడు. అయితే జిల్లా కలెక్టర్ వస్తున్నారని దివ్యాంగుడిని పోలీసులు ఈడ్చుకెళ్లారు. దివ్యాంగుడి పట్ల అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసుల తీరు పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# గోదావరిలో పుణ్యస్నానాలు, కోటేశునికి మొక్కులు

**-కోటిలింగాలలో భక్తుల శ్రావణ మాస సందడి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 11 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాలలో శ్రావణ మాసం పురస్కరించు కొని గోదావరి పుణ్యస్నానాలకు, కోటేశ్వరస్వా మి మొక్కులు తీర్చుకొనుటకు సోమవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుండే భక్తులు వివిధ వాహనా ల్లో గోదావరికి చేరుకొనిస్నానాలు ఆచరించి స్వామివారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. రోజు రోజుకు కోటిలింగాల గోదావరితో పాటు, ఆలయంకువిచ్చేసేభక్తుల సంఖ్య ఘననీయంగా పెరగడం, భక్తుల ఆదరణపెరిగినప్పటికీ ఆలయానికి అంతంత మాత్రమే ఆదాయం సమకూరడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కాని విషయం.వెల్గటూర్ నుండి కోటి లింగాల ఆలయంకు వరకు 3,కి, మీ,దూరం ఉండడంతో ఆర్టీసి బస్సు సౌఖర్యంలేక భక్తులు ఇబ్బంది పడుతున్నారు. గోదావరి స్నాన ఘట్టాల వద్ద మెట్లకు పాకురు చేరి భక్తులు జారిపడే ప్రమాదంపొంచి ఉంది, మెట్లతోపాటుపరిసరాల్లో చెత్త చెదారం చేరడం భక్తులకు ఇబ్బందిగా మారింది. ఆలయ ఆధాయాన్నిపెంచే చర్యలతో పాటు ఆలయ పరిసరాలు పరి శు భ్రంగాఉండేలా,ఆలయానికి ఆదాయం పెంచే విదంగా తగు చర్యలతో పాటు, భక్తులకోసం ఆర్టీసీబస్సు సౌఖర్యం కల్పించే చర్యలుచేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

# వర్షంలో సైతం చెట్ల కొమ్మలు తొలగించిన విద్యుత్ సిబ్బంది

**-సిబ్బంది పని తీరుకు ప్రజల ప్రశంసలు**





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (11) :** విద్యుత్ వినియోగదారు లకు ఎలాంటి ఆటంకం కలగకుండా విద్యుత్ అందించాలని లక్ష్యంతో వర్షం లో సైతం లెక్కచేయకుండా స్తంభాల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం ను ఇబ్రహింపట్నం విద్యుత్ శాఖ అదికారులు నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్ గ్రామంలోని 132/33 కెవి గోధుర్ పెద్ద సబ్ స్టేషన్ నుండి యామపూర్, వేములకుర్తి సబ్ స్టెషన్ కీ వచ్చే 33 కెవి గోదుర్ ఫీడర్ లో విధ్యుత్ స్ధంబల క్రింద ఉన్న చెట్ల కొమ్మలను తోలగించె కార్యక్రమం జరిగింది. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసి తిమ్మాపూర్, తిమ్మపూర్ తండా, యామాపూర్,ఫకీర్ కొండాపూర్,వేములకుర్తి, బర్ధిపూర్, మూలరాంపూర్ గ్రామల వరకు విధ్యుత్ సిబ్బంది చెట్ల కోమ్మలను తోలగించి కోమ్మలను ఎవరికి అటకం కలగకుండా ఉండే స్ధలం లో ఉంచారు.కాగ సిబ్బంది వర్షం సైతం పనులు చేయటం పట్ల వినియోగదారులు సిబ్బందిని ప్రశంసిం చారు.ఈకార్యక్రమంలో సినియర్ లైన్ ఇన్స్ పెక్టర్ పుల్లురి సాంబముర్తి, లైన్ ఇన్స్పెక్టర్ ఫ్రాంక్లిన్, లైన్మెన్లు కొలిపాక రాజు,తంగళపెళ్ళి శ్యాం , ఏ ఎల్ ఎం ఎస్పీల మహేష్,అన్ మాన్ నునే శ్రీధర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దు వివాదం పరిష్కరించాలి

**-గోదుర్ భూమిని కాపాడాలని ఆర్ఐకి వినతి పత్రం సమర్పించిన అభివృద్ధి కమిటీ**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదుర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మా ఊరి భూమిని కాపాడాలని సోమవారం ఆర్ఐ రమేష్‌కు వినతిపత్రం సమర్పిం చారు. గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానము పక్కన ఉన్న భూమి కొంతమంది కబ్జా చేశారని,దేవస్థానము యొక్క భూమిని 153 సర్వే నెంబర్ లో ఉన్న వారు వారి హద్దులు దాటి మా గ్రామంలో ఉన్న భూమిలోకి రావటం జరిగిందని, సర్వే చేసి వారి హద్దులు నిర్వహించి మా గ్రామం యొక్క భూమిని కాపడాలని గ్రామాభివృద్ధి కమిటీ వినతిపత్రంలో సమర్పించారు. అధికారుల స్పందించి వారం రోజుల్లో 153 సర్వే నెంబర్ గల భూమికి హద్దులు చుచిస్తమని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ ఎడపెల్లి వెంకట స్వామి, ఉపాధ్యక్షుడు తడిసిన ప్రవీణ్, కోశాధికారి రాధారపు రాజు, రైటర్ వల్లకొండ శ్రీధర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, యామపుర్, తిమ్మపుర్ తండ, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్ధిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటీకోండాపుర్, వర్షకోండ, డబ్బ, ఎర్రపుర్, అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, కోజన్ కోత్తుర్,కేశాపుర్ గ్రామలలోని పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరిష్ ఆధ్వర్యంలో నూలిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లోని మౌడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ హరిష్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించవచ్చున్నారు.పిల్లల్లో ఎదుగు దలకు అవరోధంగా నిలిచే పులిపురుగు ల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరిం చాలని ఆయన కోరారు.జాతీయ నులిపురుగుల దినోత్సవం లో భాగంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ సలిం, మౌడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్,సిహెచ్ ఓ విజయబాస్కర్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది,ఉపాధ్యాయులు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.




## సీసీ రోడ్ల, కెమెరా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 11 :** రాయికల్ పట్టణంలో పర్యవేక్షణ నిఘా నిమిత్తం 2022 సంవత్సరంలో మున్సిపల్ నిధుల నుండి 20లక్షల నిధుల తో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన పనిచేయకపోవడంతో సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన నెల రోజులు పనిచేయగా తరువాత మొరాయించగా కాంట్రాక్టర్ కనీసం మరమ్మత్తులు పర్యవేక్షణ చేయలేదని వివరించారు. రూ. 82 లక్షల నిధులతో చేపట్టిన సిసి రోడ్డు, మురికి కాలువల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని శాంపుల్ సేకరించి నాణ్యత ప్రమాణాల పరీక్ష చేపట్టాలన్నారు.

## పరిశుభ్రతతోనే రోగాలు దరి చేరవు



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఆగస్టు 11 :** విద్యార్థులు పరిశుభ్రతను పాటిస్తే రోగాలు ధరి చేరవని మండల వైధ్యాధికారి వాహిని సూచించారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఆల్బెండజోల్ గోళీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1-19 వయస్సున్న వారిలో రక్తహీనత, ఎదుగుదలపై ప్రభావం పడకుండా నియంత్రణ తప్పని సరిగా పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలను అందించడం జరిగిందన్నారు. కాగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలల్లోని చిన్నారులతో పాటు ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో అల్బెండజోల్ మాత్రలను అందిచినట్లు ఆమె వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓదామోదర్ రెడ్డి,రామ్మోహన్,చంద్రమోహన్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ముగ్గురికి జైలు శిక్ష



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 11 :** మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని, జైలు శిక్ష తోపాటు జరిమానా పడుతుందని ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ హెచ్చరించారు. ఇటీవల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో చంద్రపూర్ కు చెందిన కారుకుర్ శ్రవణ్ కుమార్, ధర్మపురి మండలం గదేపల్లి కు చెందిన వెలుగు ప్రేమ్ కుమార్,ధర్మపురి మండలం జైనకు చెందిన సాయిని తిరుపతి, అనే వ్యక్తులు మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడగా , వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి ధర్మపురి కోర్టు మొదటి తరగతి న్యాయమూర్తి ఏగి జానకి ముందు హాజరు పరుచగ శ్రావణ్ కుమార్ కు 5 రోజుల జైలు శిక్ష, ప్రేమ్ కుమార్, తిరుపతికి 2 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ ఉదయ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుందని, దీనిని తీవ్రంగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపకూడదని కోరారు.

# ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### -టిఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం

**చురకలు విలేఖరి,జగిత్యాల ఆగస్టు 11 :** ఈరోజు జగిత్యాల జిల్లా టీఎన్జీవో జిల్లా శాఖ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం లో ఉద్యోగుల ప్రధాన సమస్యలైన పెండింగ్ బిల్లులు, పెండింగ్ డిఏలు, పిఆర్సి, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు,ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ మరియు ప్రమోషన్లు వంటి వివిధ అంశాలపై చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు



మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని గార్ల ఆధ్వర్యంలో జిల్లాలోని ఉద్యోగుల సమస్యలన్నీపరిష్కరించేందుకు సంఘం ముందుకెళుతుందని తెలిపారు. నెలకు రూ.700 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని, కంట్రిబ్యూషన్ ఆధారిత ఎంప్లాయీస్ హెల్త్ స్కీంను ప్రవేశ పెడతామని చెప్పిన ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఆవేదన చెందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నూతన పీఆర్‌సీ అమలు, సీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించుటకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరలోనే ముఖ్య మంత్రి గారు రాష్ట్ర నాయకులను పిలిచి మాట్లాడుతారని ఆశభావం వ్యక్తం చేసారు. సమస్యలు పరిష్కరిచని పక్షంలో నెల 15తర్వాత రాష్ట్ర సంఘం చేపట్టే కార్యాచరణ మేరకు ఉద్యోగులు సిద్ధం కావాలని తెలిపారు. జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలన్నీ టిఎన్జీఓ సంఘం పరిష్కరిస్తుందని అన్నారుఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు ఎండి.మహమూద్, కోశాధికారి సాహెద్ బాబు,ఉపాధ్యక్షులు రవిచంద్ర,రవీందర్ సంయుక్త కార్యదర్శులు రాజేందర్, రాములు, రాజేశం, సుగుణాకర్, మధుకర్, మెట్పల్లి యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ స్వామి, కార్యదర్శి హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# చిరుత పులి కాదు అది హైన

### -అటవీ శాఖ రేంజ్ అధికారి శ్రీనాథ్

**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 11 :** ఇటీవలే ధర్మపురి శివారులో చిరుత పులి అని గత రెండు రోజులుగా తమకు సమాచారం అందిందని దాని పాద ముద్రలు గుర్తించి సేకరించి హైదరాబాద్ నిపుణులతో పరీక్షించమని అది చిరుత పులి కాదని అది అడవిలో ఉండే హైన అని అటవీశాఖ రేంజ్ అధికారి శ్రీనాథ్ తెలిపారు. సోమవారం అటవీశాఖ



కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ధర్మపురి పట్టణ శివార్లలోని పంట పొలాల్లో చిరుత పులి సంచారం చేస్తుందని మీడియా ద్వారా, ప్రజల, రైతుల ద్వారా తమకు సమాచారం వచ్చిందని మొదటి రోజు తీసిన పాద ముద్రలతో చిరుతపులి అని అనుమానంతో ప్రజల ను అప్రమత్తం చేశామన్నారు. వర్ష ప్రభావంతో పాద ముద్రలు సరిగా రాలేదని, రెండవ సారి పాద ముద్రలు సేకరించి హైదరాబాద్ లో నిపుణులు పరీక్షించగా ధర్మపురి లో సంచరించినది చిరుతపులి కాదని అది హైన గా నిపుణులు గుర్తించినట్లు తెలిపారు. హైన తో మనుషులకు ఎటువంటి ప్రమాదం ఉండదని, మేకలు గొర్రె లు తదితర జీవలకు ఇబ్బందులు కలుగుతుందని, కావున ప్రజలు ఎటువంటి భయబ్రాంతులకు లోనవ్వద్దని దానికదే అడవిలోకి వెళ్ళిపోతుందని శ్రీనాథ్ తెలిపారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారులు సదాశివుడు, జీవన్, నవీన్ తదితరులున్నారు.

## రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఆగస్టు 11 :** 2025 జూన్ 5 లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి కరుణ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు (14-08-1966 నుండి 14-08-2007 మధ్య జన్మించినవారు) కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులని,ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి రైతులు పట్టాదారు పాస్ పుస్తకం,రైతు ఆధార్‌కార్డు,నామినీ ఆధార్ కార్డుతో కూడిన దరఖాస్తు ఫారాన్ని సమర్పించాలని,అర్హులైన రైతులందరూ వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, రైతు బీమా ఎల్ఐసి ఐడి కలిగి ఉన్న రైతులు తమ వివరాల్లో ఏమైనా సవరణలు చేసుకోవాలనుకుంటే,ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలని సూచించారు.

## బస్సులు ఆపాలని గ్రామస్తుల ధర్నా



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఆగస్టు 11 :** ఎండపల్లి మండలం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ప్రాంతంలో ఎండపల్లి స్టేజి వద్ద బస్సులు ఆపాలని కోరుతూ పలువురు గ్రామస్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఎండపల్లి మండల బస్ సెల్టర్ వద్ద కరీంనగర్ నుండి మంచిర్యాల వైపుకు వెళ్లే బస్సులు ఆపకపోవడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులకు, గ్రామస్తులకు, స్కూల్ పిల్లలకు ఇబ్బంది అవుతుందన్నారు. పేరుకే మండలం కాని ఎంతవరకు ఎండపల్లి మండలా కేంద్రానికి కచ్చితమైన బస్ టిక్కెట్ కూడా లేదని ఈ సమస్య పైన ప్రభుత్వ అధికారులు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 11 :** మెట్ పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ అధ్యక్షతన మెట్ పల్లి రెడ్ క్రాస్ బిల్డింగ్ లో ఉచిత కంటి వైద్య శిబిరం, పద్మాక్షి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ గుంటుక చంద్ర ప్రకాష్, రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్ బాబు, కోట్ల జోన్ చైర్మన్ గంద్ర అజయేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరయ్యారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ బిల్డింగ్ లో ఉచిత కంటి వైద్య శిబిరంతో పాటు పద్మాక్షి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం రేకుర్తి కంటి డాక్టర్ ప్రకాష్, డాక్టర్ పుప్పాల సాగర్ పటేల్, పుప్పాల సంధ్యారాణి పటేల్ ఉచిత హెల్త్ క్యాంపు ద్వారా పట్టణ గ్రామీణ ప్రజలకు చికిత్స నిర్వహించారన్నారు. తమకు సహకరించిన వీరికి లైన్స్ క్లబ్



తరపున కృతజ్ఞతలు తెలిపి, ప్రజలు కంటి వైద్య శిబిరం అలాగే హెల్త్ క్యాంపు ఉచిత వైద్య శిబిరాన్ని పట్టణ గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని, ఉచిత వైద్య శిబిరానికి 600 మంది హాజరయ్యారని వీరిలో కంటి శిబిరం చికిత్సకు అర్హులైన 40 మందిని రేకుర్తి కరీంనగర్ హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగిందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాల నుండి వివిధ ఉచిత వైద్య శిబిరాలు కంటి శిబిరాలు పేదవారికి ప్రభుత్వ పాఠశాలలలో ఉచిత బుక్స్ పంపిణీ హాస్టల్లో బట్టల పంపిణీ, చద్దర్ల పంపిణీ చేస్తుందని, పేదల సేవ కోసమే మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఉందని వారి సేవలు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు, కార్యదర్శి జైపాల్ రెడ్డి , కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్ , ఇల్లెందుల శ్రీనివాస్, దొంతుల ఆంజనేయులు , ముద్దం ప్రసాద్ ,తులా రాజేందర్, కోట విజయ్ కుమార్, జోగ జగదీశ్వర్ ,రఘుపతిరావు. గంగాధర్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసిన దురిశెట్టి సంపత్

### -బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్

**చురకలు విలేఖరి చిగురు మామిడి ఆగస్టు 11 :** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ,విద్యార్థినీ, విద్యార్థులకు మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని,ఆ ప్రోగ్రాం లో భాగంగానే నవాబుపేట ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను సోమవారం రోజున అందించడం జరిగిందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురుశెట్టి సంపత్ తెలిపారు. నవాబుపేట ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సోమవారం రోజున సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దురుశెట్టి సంపత్ ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా



వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల పరిస్థితులను దృష్టి లో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శక్తి కేంద్ర ఇన్చార్జి,మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,మండల దళిత మోర్చ అధ్యక్షుడు అయిల పాక సాగర్.మండల బీ. జే వై.ఎం కార్యదర్శి గుళ్ళ సాయికృష్ణ. మాజీ వార్డు మెంబర్ మాడ శ్రీనివాస్ ,గ్రామ కార్యదర్శి సంపత్,బూత్ అధ్యక్షులు ఎన్నం సంతోష్,గుళ్ళ రాజు,గుళ్ళ సంతోష్ బీ.జె.పీ నాయకులు గుళ్ళ వెంకటేశం .ఇనుగల సంపత్ రెడ్డి ,పిల్లి రమేశ్,బొల్లి శ్రీకాంత్,ఎర్రోజు సాయి కృష్ణ,బుర్ర సాయికుమార్, విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామస్థులు. పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో మౌళిక వసతులు కల్పించాలి

**-జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 11 :** నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో మౌళిక వసతులు కల్పించాలని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. సోమవారం నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో మౌళిక వసతుల కల్పనలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇక్కడ నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మౌళిక వసతులు కల్పించకపోవడం దారుణమన్నారు. వారం రోజుల్లోగా నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో మౌళిక వసతులు కల్పించాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఆవారి శివకేసరి బాబు, దేవేందర్ నాయక్, సమీండ్ల వాణి శ్రీనివాస్, నాయకులు ఆనందావు, వొల్లెం మల్లేశం, మజాహిర్ రిజ్వాన్, మహేష్, ప్రవీణ్, గంగాధర్, శ్రీనివాస్, అనురాధ, ప్రతాప్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**-ప్రజావాణికి 114 దరఖాస్తులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగస్టు 11 :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించే దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 114 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 36, గృహ నిర్మాణ శాఖకు 26, డీఆర్డీఏ 20, ఉపాధి కల్పన శాఖకు 7, పంచాయితీ, సంక్షేమ శాఖలకు 5 చొప్పున, పౌర సరఫరాల శాఖకు 4, సెస్ కు 3, ఎస్డీసీ, మున్సిపల్ కమీషనర్ సిరిసిల్ల కు 2 చొప్పున, వ్యవసాయ, వైద్యారోగ్య, విద్యా శాఖ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వాడకంపై ముస్లిం యువత జాగ్రత్త వహించండి

**-మజ్లిస్ తహాపుజ్ ఖత్మే నబువ్వత్ ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి మౌలాన అర్షద్ అలీ ఖాస్మి పిలుపు**




**చురకలు ప్రతినిధి,హుజురాబాద్ టౌన్, ఆగస్టు 11 :** నేటి సమాజంలో సోషల్ మీడియా వాడకం విపరీతంగా పెరగడం వల్ల, ఏది నిజమో, ఏది అబద్ధమో అర్థం కాక, ఉన్నతమైన చదువులు చదివిన ముస్లిం యువకులు, విద్యావంతులు, ముఖ్యంగా ఐటీ సెక్టార్ లో పనిచేసే ముస్లిం ఉద్యోగులు, సోషల్ మీడియాలో వస్తున్న ఇస్లాంకు సంబంధంలేని వీడియోలను ఫాలో కావొద్దని, ఇస్లాం వ్యతిరేక శక్తుల నుండి తమకు తాముగా జాగ్రత్తగా ఉండి, అల్లాహ్ పట్ల విధేయత చూపుతూ, తమ ఈమాన్ విశ్వాసాన్ని కాపాడుకోవాలని మజ్లిస్ తహాపుజ్ ఖత్మె నబువ్వత్ ఉభయ తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు మౌలానా షా జమాలు రహమాన్ మిఫ్తాహి, ప్రధాన కార్యదర్శి మౌలాన అర్షద్ అలీ ఖాస్మి ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని జామియా మస్జిద్ లో మజ్లిస్ తహాపుజ్ ఖత్మె నబువ్వత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా వాడకం.. ముస్లింల ముసుగులో ఇస్లాం వ్యతిరేక శక్తుల పట్ల ముస్లింలను మేల్కొలపడం అనే అంశంపై ఒకరోజు ఆధ్యాత్మిక అవగాహన వర్క్ షాపు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి ముస్లింలు, హుజురాబాద్ గ్రామీణ ప్రాంత ఇస్లామీయ ధార్మిక పండితులు 1200 మంది హాజరై విజయవంతం చేశారు. ఈ ఆధ్యాత్మిక వర్క్ షాపుకు ముఖ్యఅతిథిగా హాజరైన మౌలాన అర్షద్ అలీ ఖాస్మి మాట్లాడుతూ.. ఇస్లాంకు సంబంధంలేని పలు అంశాలను సోషల్ మీడియా వేదికగా ఇస్లాం పై బురద జల్లడం పనిగా పెట్టుకుని పాశ్చాత్య దేశాల కుట్రలతో ఫిత్నా గోహర్ షాహి, ఫిత్నా మీర్జా గులాం అహ్మదియ్యా ఖాధియాని, ఫిత్నా ఇంజనీర్ అలీ మీర్జా, ఫిత్నా షకీల్ బిన్ హనీఫ్, ముంకరీన్ హదీస్, ఫిత్నా ఫయాజియత్, ఫిత్నా జావిద్ అహ్మద్ ఘామిది వంటి ఇస్లాం కు సంబంధం లేని వ్యక్తులు ముస్లింల ముసుగులో సోషల్ మీడియాలో ఇస్లాం లో లేని పలు విషయాలను సరికొత్త అంశాలను తెరమీదకి తీసుకొచ్చి ముస్లింల ను తప్పుదోవ పట్టించి వారి ఇమాన్ విశ్వాసాలతో ఆటలాడుతున్నారని వీరి పట్ల ముస్లిం యువత ఐటీ సెక్టర్ లో పనిచేసే ముస్లింలు సోషల్ మీడియా ను విపరీతంగా వాడేటువంటి ముస్లిం యువత గుర్తుంచుకొని మరి వీరి పట్ల వీరి వీడియోల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. సోషల్ మీడియా వేదికగా వీళ్ళ వీడియోలలో ఇస్లాంకు సంబంధం ఉందని నమ్మి అట్టి వీడియోలను ఫాలో అయి వీరు చెప్పిన మాటలను నమ్మితే ఈమాన్ నశించిపోతుందని, ఈమాన్ నశించిపోతే మనము అల్లాహ్ పట్ల విధేయత మనకు ఉండబోదని మనము కాఫిర్లుగా మారే ప్రమాదం ఉందని వీరి వీడియోల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఇస్లాంను విచ్ఛిన్నం చేయడానికి ముస్లింల ముసుగులో ఇస్లాం వ్యతిరేకులు చేస్తున్నటువంటి ఈ తప్పుడు ప్రచారాలను ముస్లింలు నమ్మవద్దని సూచించారు. ఈ వర్క్ షాప్ కు వచ్చినటువంటి ఇస్లామీయ ధార్మిక పండితులకు, గ్రామీణ ప్రాంత ముస్లిం యువతకు టీ, టిఫిన్, స్నాక్స్, మధ్యాహ్న భోజనం, రాత్రి డిన్నర్ వంటి సదుపాయాలు నిర్వాహకులు కల్పించారు. మౌలాన అబ్దుల్ మొయిజ్ షామ్జి, మౌలాన వజిహోద్దీన్ లడ్డు, ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్, ముఫ్తి అబ్దుల్ ముఖీత్ ఉమ్రీ తదితరులు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ తహాపుజ్ ఖత్మె నబువ్వత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఫియాస్ మొహియుద్దీన్, కన్వీనర్లు షేక్ నయీమ్, ముక్తి షాకిరుద్దీన్, మిర్జా ఇమ్రాన్ బేగ్, హాఫీజ్ అబ్దుల్ రహీం, మౌలానా నజీర్ ఖురేషి, మౌలానా సోహెల్, ఖత్మే నబువ్వత్ కమిటీ సభ్యులు అహ్మద్ హిష్జి, కలీమ్ షరీఫ్, ముకరం, అబ్దుల్ రాఫె, తౌహీద్, ఇమ్రాన్ బేగ్, ముఫ్తి ఇంతియాజ్, మీడియా ఇంచార్జి మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 11 :** జగిత్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సోమవారం వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి సిబ్బంది పలు సూచనలు చేశారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, సిబ్బంది ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ పాయింట్ల వద్ద తీసుకోవాలని జాగ్రత్తలు, విజిబుల్ పోలిసింగ్కు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో జగిత్యాట టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## నిందితులు సత్ప్రవర్తనతో ప్రొబెషనర్ అధికారి సూపర్ విజన్లో ఉండాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల,ఆగస్టు 11 :** ఇద్దరిపై దాడికి పాల్పడిన కేసులో నలుగురు నిందితులకు ఏడాది పాటు సత్ప్ర ర్తనతో ప్రొబెషనర్ అధికారి సూపర్ విజన్లో ఉండాలని న్యాయమూర్తి ఆర్. లావణ్య సోమవారం తీర్పు వెలువరించారు. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తీగల ధర్మారంకు చెందిన గంధం హరీష్, దినేష్ లపై 2019 ఆగస్టు 5న దినేష్ స్నేహితులు బండరాళ్లు, కర్రలతో దాడి చేసి గాయపర్చారు. దీంతో హరీష్ ఫిర్యాదు మేరకు బీర్పూర్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి కోర్టు ప్రవేశపెట్టగా కేసును విచారించిన న్యాయమూర్తి ఆర్. లావణ్య నిందితులైన ఎర్ర అక్షయ్, గడ్డం సాయి వంశీ, కతెరపాక రామకృష్ణ, తడక రవిలకు ఏడాది పాటు సత్ప్రర్తనతో ఉంటూ ఎలాంటి గొడవలకు పోకుండా ప్రొబెషనర్ అధికారి సూపర్విజన్లో ఉండాలని తీర్పు వెలువరించారు.

## పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు



**చురకలు విలేఖరి వీణవంక ఆగష్టు 11 :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా సోమవారం వీణవంక మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాల్లో 1- 19 సంవత్సరాల లోపు పిల్లందరికీ నులిపురుగుల నివారణ ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది. 1-2 ఏండ్లు గల అంగన్వాడి చిన్నారులకు సగం మాత్రను పొడిచేసి నీటిలో కలిపి త్రాగించారు. 2-3 ఏళ్ల పిల్లలకు ఒక మాత్రను పొడిచేసి నీటిలో కలిపి వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మొయిజ్ బేగ్,వైద్య సిబ్బంది మేఘన,రాజేశ్వరి,శ్రీనివాస్ రెడ్డి,సాధన,లత పాల్గొన్నారు.

## గంభీరావుపేట మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షులుగా బిక్షపతి పటేల్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగష్టు 11 :** గంభీరావుపేట మండల మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షులుగా మేకార్తి బిక్షపతి పటేల్ గంభీరావుపేట,ప్రధాన కార్యదర్శిగా అయిలేని కిరణ్ బాబు పటేల్ లింగన్నపేట ,ఉపాధ్యక్షులుగా గంధదపు శంకర్ పటేల్ చిట్టెంపల్లి అదవయ్య పటేల్ కొమిరిశెట్టి రామచంద్రం పటేల్,నాయిని దేవరాజు పటేల్,కోశాధికారిగా సుంకరి ప్రశాంత్ పటేల్ గంభీరావుపేట,సంయుక్త కార్యదర్శిగా జిల్లాల మలేశం పటేల్ ఎన్నికయ్యారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కష్టాలు తప్పడం లేదు

**-కెసిఆర్ హయాంలో ఒక రైతు కూడా రోడ్డు ఎక్కలేదు**
**-తక్షణమే రైతులందరికీ ఇబ్బందులు లేకుండా యూరియా అందించాలి**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి**

**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 11 :** కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని విధాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా రైతులను మాత్రం తీవ్రంగా కష్ట పెడుతున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో సోమవారం వీణవంక హుజురాబాద్ మండలాలలో యూరియా కోసం రైతులు ఎదుర్కొంటున్న కష్టాలపై ఆయన మాట్లాడారు.కెసిఆర్ అధికారం లో ఉన్నప్పుడు ఏ ఒక్క రైతు కూడా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూసుకున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ రైతులు యూరియా కోసం పడిగాపులు గాయాల్సిన పని లేకుండా నాట్ల సమయంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు యూరియా అందుబాటులో ఉంచేదని గుర్తు చేశారు. పదేళ్లలో ఏ ఒక్కరోజు యూరియా కొరత లేని విధంగా ఉంటే ఇప్పుడెందుకు ఇలా యూరియా కోసం రైతులు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ఆయన అన్నారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను రోడ్లపై నిలబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి రైతులకు యూరియాకు కొరత లేకుండా చూసుకోవాలని, ప్రతి రైతుకు కావలసినంత యూరియా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోనని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేపడతానని హెచ్చరించారు.



# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**-హాజరైన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ చందు**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 11 :** హుజురాబాద్ పట్టణం లోని జిల్లా పరిషత్తు బాలికల పాఠశాల, బాలుర పాఠశాల,ఇస్లాంపుర అంగన్వాడి కేంద్రంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఆగస్టు నెలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహిస్తామని, ఏడాది వయసున్న పిల్లలనుండి నుండి 19 సంవత్సరాల వయసున్న బాలబాలికలకు ఆల్బెండ జోల్ టాబ్లెట్స్ ఇస్తారని తెలిపారు. నులి పురుగులు నిర్మూలన వలన అభ్యసన శక్తి, గ్రహణ శక్తి శారీరక పెరుగుదల మెరుగవుతాయని పిల్లలు చదువులో చురుకుగా ఉంటారని ఆయన అన్నారు. ప్రతి పాఠశాల ఉపాధ్యాయులు, డివిజన్లోని అన్ని పాఠశాలల్లో,అంగన్వాడి సెంటర్ల లో ఆల్బెండజోల్ టాబ్లెట్స్‌ను అడ్మినిస్టర్ చేయాలని కోరారు. కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది అందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు.ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు మాత్రమే పిల్లలకు టాబ్లెట్స్ ని నమిలి మింగేటట్లు చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ, అంగన్వాడి సూపర్వైజర్,మండలంలోని చెల్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మధుకర్ డాక్టర్ జరీనా ఆరోగ్య విద్యా బోధకులు పంజాల ప్రతాప్, ఆరోగ్య సహాయకులు సత్యం,అంగన్వాడీ టీచర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రెసిడెన్షియల్స్ ఆర్డర్‌ను రద్దు చేయాలి

**-క్యాథలిక్స్, ప్రొటె స్టంట్ సంఘాలు**

**చురకలు ప్రతినిధి, హనుమకొండ ఆగస్టు 11 :** 1950 ఆగస్టు 10న జారీ చేసిన రాష్ట్రపతి (ఎస్ సి) ఆర్డర్ ను రద్దు చేయాలని క్యాథలిక్స్, ప్రొటె స్టంట్ సంఘాలు ఆధ్వర్యంలో నిరసన శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో డయాసిస్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ డి విజయపాల్, ఎస్సీ, బీసీ కమిషన్ వరంగల్ డయాసిస్ సెక్రటరీ ఫాదర్ మాచర్ల నవీన్, యెరూషలేము బాప్టిస్ట్ చర్చ్ బిషప్ ఐజాక్,బిషప్ జాన్ మార్కండేయ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు నుండి క్రైస్తవ సంఘాలు,సంస్థలు మరియు సమాజాలు కుల, మత, పేద, ధనిక, మేధావి, నిరక్షరాస్యులనే భేదం లేకుండా అందరి మధ్య నిస్వార్థంగా వైద్య, విద్య, సామాజిక రంగాలలో ప్రభుత్వంతో సమానంగా అఖండ సేవలందిస్తున్నాయి.ఈనాటికీ బాధ్యతాయుతమైన క్రైస్తవ సమాజం నిస్వార్థ సేవలందిస్తూనే ఉంది అని అన్నారు.స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరం లు గడిచినా దళిత క్రైస్తవుల సామాజిక స్థితిగతులు మారలేదు.విద్య,ఆరోగ్య,ఆర్థిక, సాంఘిక పరంగా అదే వెనుకబాటు తనాన్ని అనుభవిస్తున్నారు.మతం మార్పు వారి సాంఘిక స్థాయిని మార్చలేదని కాకా కలేల్కర్ కమిషన్ 1955, ఎలయపెరుమాల్ కమిషన్ 1969,మండల్ కమిషన్ 1980,మైనారిటీ కమిషన్ 1980, రంగనాథ్ మిశ్ర కమిషన్ 2007 కమిషన్లు ధృవీకరించాయని వారు స్పష్టంచేశారు.సామాజికంగా ఎన్నో సంవత్సరాలు అణచివేతకు, వివక్షకు గురియై అన్ని విధాలుగా వెనుకబడిపోయిన దళితులు ఏ మతం స్వీకరించినా,వారి స్థితిగతులు సామాజిక స్థాయి ఒకటే. కాని హిందూ, సిక్కు మరియు బౌద్ధ మతం స్వీకరించిన దళితులకు రాజ్యాంగ సవరణ ద్వారా కొన్ని హక్కులు మరియు భద్రత కల్పించబడ్డాయి. కేవలం క్రైస్తవ్యాన్ని స్వీకరించిన కారణాన అదే స్థితిలో ఉన్న దళిత క్రైస్తవులు రిజర్వేషన్లు తదితర హక్కులను కోల్పోయారు. వారు తమ మతాన్ని బట్టి వివక్షకు గురి అయ్యారు.సిక్కు మతం స్వీకరించిన దళితుల కొరకు 1956లోనూ, బౌద్ధ మతం స్వీకరించిన దళితుల కొరకు 1990లోనూ (ప్రెసిడెన్సియల్ (ఎస్ సి.) ఆర్డర్ 1950 సవరించబడింది. అందువల్ల హిందూ, సిక్కు మరియు బౌద్ధ మతాలు స్వీకరించిన దళితులకున్న హక్కులు మరియు భద్రత దళిత క్రైస్తవుల క్రైస్తవులకు మరియు దళిత ముస్లింలకు అన్వయించుట కొరకు (ప్రెసిడెన్షియల్ (ఎస్ సి.)ఆర్డర్ 1950 సవరించాలని వారు అన్నారు.ప్రెసిడెన్షియల్ ఆర్డర్ను సవరించకపోవడం వల్ల దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలు రిజర్వేషన్లను, స్కాలర్షిప్పులను మాత్రమే కాకుండా ఎస్.సి./ఎస్.టి. ఆక్ట్ వర్తించని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. దీనితో ఉపాధి అవకాశాలతో పాటు దళితులకు భద్రత కరువైంది. అందుకే ప్రెసిడెన్షియల్స్ ఆర్డర్ ను సవరించి దళిత క్రైస్తవులను, దళిత ముస్లింలను ఎస్.సి. జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ సందర్భంగా అది సాధించే దిశగా దళిత క్రైస్తవులు, క్రైస్తవులు, మేధావులు, సమాజంలోని అన్ని వర్గాలవారు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ ర్యాలీ లోడయాసిస్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ డి విజయపాల్, ఎస్సీ, బీసీ కమిషన్ వరంగల్ డయాసిస్ సెక్రటరీ ఫాదర్ మాచర్ల నవీన్, యెరూషలేము బాప్టిస్ట్ చర్చ్ బిషప్ ఐజాక్, బిషప్ జాన్ మార్కండేయ,వరంగల్ ఎస్సీ బీసీ కమిషన్ సభ్యులు బొక్కా దయాసాగర్, లాదెళ్ల జాన్సన్, కలపాల ప్రవీణ్, కొట్టే అశోక్, మాజీ కార్పొరేటర్ లు ఫ్రాంక్లిన్ సుధాకర్, బోడ డిన్నా, పాస్టర్లు జోసెఫ్ ప్రభాకర్, అశోక్ పాల్, యు డేవిడ్, నల్లా డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.




## వార్డుల్లో సమస్యలపై దృష్టి సారించాలి

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగష్టు 11 :** స్థానిక సంస్థల ఎన్నికల దృశ్య వార్డుల్లో వాటి సమస్యలపై దృష్టి సారించాలనికాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు పిలుపునిచ్చారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు అధ్యక్షతన సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతు రుణమాఫీ . రైతు భరోసా .గృహజ్యోతి. ఇంద్రమ్మ ఇల్లు . కొత్త రేషన్ కార్డు పంపిణీ. సన్న బియ్యం కార్యక్రమాలే కాకుండా ఇంకా ఎన్నో రానున్న రోజులలో ప్రభుత్వం చేపడుతుందన్నారు.అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుండటంతో కార్యకర్తలందరూ ప్రతి వార్డులో వాటి సమస్యలపై తిరిగి పరిష్కరించాలని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పై దృష్టి సారించాలని ప్రతి ఒక్క కార్యకర్త రానున్న రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పార్టీని గెలిపించుకోవాలని ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి. జిల్లా నాయకులు. పందిర్ల లింగ గౌడ్. పట్టణ అధ్యక్షుడు. చిన్ని బాబు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి. గుర్రపు రాములు. పందిర్ల శ్రీనివాస్ గౌడ్. అంతర్పుల గోపాల్. గడ్డం జితేందర్. శ్రీపాల్ రెడ్డి. సాయి రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. ప్రతాప్ రెడ్డి. షేక్ నవాబ్.గంట వెంకటేష్.గంట అంజాగౌడ్. మిర్యాల కార్ రాజు.ఎడ్ల రాజ్ కుమార్.ఇలియాస్ బాబా.బుర్క ధర్మేందర్. తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత ఉందని వస్తున్న పుకార్లను రైతులెవరు నమ్మవద్దు

**-రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారిని అఫ్జల్ బేగం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగష్టు 11 :** యూరియా కొరత ఉందని వస్తున్న పుకార్లను రైతులెవరు నమ్మవద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారిని అఫ్గల్ బేగం పేర్కొన్నారు.ఈ సీజన్ కు సరిపడా యూరియా అందుబాటులో ఉందని ప్రతి రోజూ జిల్లా వ్యాప్తంగా యూరియా సరఫరా చేస్తున్నామన్నారు.సంబంధిత సహకార సంఘాల ద్వారా,ఐకెపి సెంటర్ల ద్వారా రైతులకు అందిస్తున్నామన్నారు.ట్రాన్స్పోర్ట్ లో ఒకటి రెండు రోజులు ఆలస్యం జరిగింది కానీ కొరత అనేది లేదన్నారు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లి గారి ప్రత్యేక చొరవతో,గౌరవ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూర్తి స్థాయిలో యూరియాను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.రైతు సోదరులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు .

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 11 :** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉమ్మడి వెల్గటూర్ మండలంలో 1 నుండి 19 సం,ల లోపు వయసు పిల్లల కు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు మండల వైద్యాధికారి తెలిపారు.మండల గ్రామస్తాయి అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారతో అంగన్ వాడి సెంటర్లు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఆమ్సెంటర్స్,ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల్లో 95శాతం మంది పిల్లలకు ఈ అల్బెండజోల్ మాత్రలు పంపిణి చేసినట్లు, మిగిలిన పిల్లలకోసం ఈనెల 18 న తిరిగి మాత్రలు పంపిణి కార్యక్రమం ఉంటుందని తెలిపారు.వెల్గటూర్ పి ఎచ్ సి పరిధిలో 6230 మంది పిల్లలు ఉండగా 5955 మందికి, అంబా రిపేట పి ఎచ్ సి పరిధిలో 5791 మంది పిల్లలు ఉండగా 5478 మందికి అల్బెండజోల్ మాత్రలు వేసినట్లు వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లో 591మంది పిల్లల కు మాత్రలు వేయవలసి ఉంది.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**-రైతులకు ఎరువులు సకాలంలో అందించాలి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 11 :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, రైతులకు ఎరువులు సకాలంలో అందించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో, జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులతో,నీటిపారుదలశాఖ అధికారులతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టు నెల వరకు 23వేల 3 వందల మెట్రిక్ టన్నుల యూరియాను ఆయా గ్రామాల్లో రైతులకు అందజేయడం జరిగింద న్నారు.గత ఏడాది నుండి ఇప్పటి వరకూ సుమారు 21 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సొసైటీల ద్వారా రైతాంగానికి అందజేయడం జరిగింది. ఇంకా 2 వేల మెట్రిక్ టన్నుల యూరియా గోదాములో నిల్వ ఉందన్నారు. ఇప్పటికే సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడటం జరిగిందని,డిల్లీ పర్యటన సందర్భంగా అక్కడ కేంద్రశాఖ మంత్రిని కలవడం జరిగిందన్నారు. చైనా నుండి ముడి సరుకు దిగుమతి కొంత ఆలస్యం కావడం వల్ల ఇట్టి సమస్య ఏర్పడటం జరుగుతుందని కేంద్ర మంత్రి చెప్పడం జరిగిందని, రైతులకు యూరియా పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకునే బాధ్యత ప్రభుత్వానిదన్నారు .రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ప్రతి రైతుకు సరిపడ యూరియా అందిస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు సరిపడ ఎరువుల అందుబాటులో ఉన్నాయని,వ్యవసాయ శాఖ అధికారులు సహకార సంఘం అధికారులు రైతుల పట్ల ఆప్యాయతగా సానుకూలంగా రైతులతో మాట్లాడాల న్నారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను బలోపేతం చేసే దిశగా పటిష్ట చర్యలు

**-4 నెలల కాలంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ పనులు పూర్తి**
**-మంథని మండలం గుంజపడుగు గ్రామం వద్ద 2 కోట్ల 90 లక్షల రూపాయలతో పీఎం కుసుమ్ ద్వారా ప్యాక్స్ ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ కు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని), ఆగస్టు 11 :** రైతులను బలోపేతం చేసే దిశగా సంక్షేమ కార్యక్ర మాల అమలుతో పాటు అనుబంధ రంగాల అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టామని రాష్ట్ర ఐ.టి,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. సోమవారం మంథని ప్రాంతం లో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, కరీంనగర్ డిసిసిబి చైర్మన్ రవీందర్ రావు లతో కలిసి మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 7 కోట్ల రూపాయలతో 5 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న రెండు గోదాములకు, గుంజపడుగు గ్రామంలో 2 కోట్ల 90 లక్షల రూపాయలతో పీఎం కుసుమ్ ద్వారా ప్యాక్స్ ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో గుంజపడుగు శివారులో పి.ఎం కుసుమ్ క్రింద 3.5 కోట్ల రూపాయలతో 1 మెగా వాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మన పెద్దపల్లి జిల్లాలో నంది మేడారం, కాల్వ శ్రీరాంపూర్, అప్పన్న పేట, మంథని ప్రాంతాలలో 1 మెగా వాట్ చొప్పున ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 4 నెలల కాలంలో ఈ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం, గ్రిడ్ కనెక్షన్ పనులు పూర్తి చేయాలని అన్నారు.చిల్లపల్లి గ్రామంలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాము లను 7 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు.గుంజపడుగు ప్రాంతంలో సహకార బ్యాంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఆర్.బి.ఐకు పంపాలని మంత్రి సూచించారు. సహకార శాఖలో 20 సంవత్సరాల కాలంగా తనవంతు కృషి చేస్తున్న కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉండే రైతు సోదరులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్,2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు అనుబంధ రంగాలైన గోదాముల నిర్మాణం, పి.ఏ.సి.ఎస్ ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు నువ్వంటే కార్యక్రమాల వల్ల రైతులను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాల అమలులో స్థానిక ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, మంథని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న,ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయదారుల అరెస్ట్

**-ఎల్లారెడ్డిపేట సి ఐ శ్రీనివాస్ గౌడ్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగష్టు 11 :** వీర్నపల్లి మండలంలోని రంగంపేట గ్రామ శివారులోని జంపన్న చెరువు సమీపంలో గంజాయి కలిగి వున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నట్లు వారి వద్ద 50 గ్రాముల గంజాయినీ స్వాధీనం చేసుకున్నట్లు ఎల్లారెడ్డిపేట సి ఐ బి.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.సి ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం సిరికొండ మండలం పందిమడుగు గ్రామానికి చెందిన మలావత్ రామ్ కుమార్,వీర్నపల్లి మండలం సీతారాం నాయక్ తండా కు చెందిన ప్రస్తుత నివాసి రాగుడు గ్రామ సమీపంలోని రంగినేని ట్రస్ట్ బాలాజీ నగర్ కు చెందిన బానోతు అజయ్, వీర్నపల్లి మండలం సీతారాం నాయక్ తండాకు చెందిన బానోతు అజయ్ కుమార్, అదే తండాకు చెందిన ప్రస్తుత నివాసి అజ్మీరా సాయి విశాల్ ను అరెస్ట్ చేశామని సి ఐ తెలిపారు.జల్సాలకు అలవాటు పడ్డ ముగ్గురు యువకులు గంజాయి సేవిస్తూ అధిక ఆదాయం కొరకు నిజామా బాద్ పట్టణానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తులకు గంజాయి విక్రయించడానికి రంగంపేట జంపన్న చెరువు వద్దకు రాగా పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ చేయగా కోర్టు నిందితులను జైలుకు పంపించినట్లు సి ఐ తెలిపారు.గంజాయి విక్రయంలో చాకచక్యంగా వ్యవహరించిన వీర్నపల్లి ఎస్ ఐ వేముల లక్ష్మణ్ ను పోలీస్



సిబ్బంది నీ సి ఐ అభినందించారు.

## పౌరసరపరాల గోదాంను
# పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఆగస్టు 11 :** మెట్ పల్లి పట్టణ కేంద్రంలోని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని గన్నీ గోడౌన్లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించి సుమారు 9లక్షల గన్నీలు పూర్తిగా దగ్ధమయ్యాయి.అగ్నిప్రమాదం సంభవించగానే అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ శాఖ,పోలీసుశాఖ,పౌర సరఫరాల సంస్థ మేనేజర్,ఏఎంసి సిబ్బంది మున్సిపల్ శాఖ తక్షణమే స్పందించి మంటలను అదుపులోకి తీసుకువచ్చి ఇతర విభాగాలకు వ్యాపించకుండా రక్షణ చర్యలు చేపట్టారు. సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంఘటనా స్థలాన్ని సందర్శించి నష్టాన్ని స్వయంగా పరిశీలించారు.అగ్ని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరపాలని, భవిష్యత్తులో ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశిం చారు.కలెక్టర్ వెంట మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్,డిఎం రాజేంద్రప్రసాద్ మెట్పల్లి డిఎస్పి రాములు, మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్, తహసీల్దార్ సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## మల్టీ డిపార్ట్మెంటల్ కార్యక్రమాల
# నిర్వహణ పై సమీక్ష సమావేశం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్ట్ 11 :** అంకిత భావంతో విధులు నిర్వహించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావులి, రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సి.హెచ్.వెంకట రమణ అన్నారు.సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 & ఏ.పీ.ఏ ఏరియా వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులకు సోమవారం నాడు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం కార్యక్ర నిర్వహణ పై సమీక్ష నిర్వహించి సంస్థ స్థితిగతులతో పాటు, ఏరియా ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన కల్పించి, ఉద్యోగులకోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా జి.యం లు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో పని చేసి, పని గంటలను వృధా చేయకుండా విధులు నిర్వహించాలని అన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతతో కూడిన విధులు నిర్వహించాలని సూచించారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.భవిష్యత్తులో కంపెనీ లక్ష్యాలకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ మల్టీ డిపార్ట్మెంట్ కార్యక్రమాలు అన్ని గనుల,విభాగాలలో దశలవారీగా నిర్వహించి ప్రతి ఉద్యోగికి సంస్థ స్థితిగతులను వివరించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ లు జె.రాజశేఖర్,ప్రవీణ్ వి ఫాంటింగ్,ఐఈ డిజియం కె.చంద్ర శేఖర్,విభాగాధిపతులు బాను ప్రసాద్ రావు, కాశీ విశ్వేశ్వర రావు, బి.సుదర్శనం, రాజేంద్ర కుమార్, సి.జె.సురేఖ, జనార్దనరెడ్డి,అధికారులు ఉదయ్ భాస్కర్, చంద్ర శేఖర్, రఘురామ్, పాపయ్య, శ్యామల, సునీల్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.